జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 15-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 310 పేజీలు: 4 వెల : రూ.7



# కరువైన నీటిలో.. మునిగిన ఆశలు

* ఒక ప్రాజెక్టు, రెండు దశాబ్దాల నిర్లక్ష్యం
* ఇది పలాస ఆఫ్‌షోర్ జలాశయం కథ

**శ్రీకాకుళం, ఏప్రిల్ 14 (వార్త):** శ్రీకాకుళం జిల్లా – నల్లటి నేలపై గోధుమ రంగు బోర్లు. ఎండలో బిగుసుకుపోయిన రైతుల ముక్కులో పగుళ్లు. ఎప్పుడో ప్రారంభమైన వాగ్దానాల జలాశయం ఇప్పటికీ మట్టికే పరిమితమైంది. 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసిన మహేంద్రతనయ ఆఫ్‌షోర్ రిజర్వాయర్ రెండు దశాబ్దాలుగా 'ఎన్నాళ్లో ఆర్తి' అనిపిస్తూ నిలిచిపోయింది. 25 వేల ఎకరాల పంట భూమికి సాగునీరు, 30 గ్రామాలకు తాగునీరు అందించాల్సిన ఈ ప్రాజెక్టు, రాజకీయాలకే నీరు జారింది. రేగులపాడు ఇది ఒక ప్రాంతం మాత్రమే కాదు. ఇది నిరీక్షణతో ఊపిరి తీసే భూమి. 2008లో వైఎస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసిన ఆఫ్‌షోర్ రిజర్వాయర్ ప్రాజెక్టు తాలూకు కలలు ఇప్పటికీ వర్షాధారంగా బతుకుతున్న రైతుల కళ్లలో నిండి ఉన్నాయి.



ఇకపోతే, రిజర్వాయర్ వాస్తవంగా కాదు, వాగ్దానాల మోహరంగా మారింది. నెరవేరని హామీలు, అసంపూర్తిగా మిగిలిన కాలువలు, వెలిపోతున్న భూములు – ఇవన్నీ ఒక వాస్తవిక రాజకీయ అక్షరాలుగా మారాయి.

## రెండు దశాబ్దాలు - మూడు ప్రభుత్వాలు - ఒకే పరిస్థితి...

వైఎస్సార్‌కు స్ఫూర్తి, టీడీపీకి మొర, వైఎస్సార్సీపీకి నిర్లక్ష్యం – ఇది ఆఫిషియల్ టైమ్లైన్. నాలుగు మండలాల్లోని 24,600 ఎకరాల సాగుభూములకు, 30కు పైగా గ్రామాలకు తాగునీటికి ఈ ప్రాజెక్టు ఆశాజ్యోతి. కానీ అక్కడి రైతుల మాటల్లో చెమటపాటు తప్ప నీటి మాట లేనే లేదు. "మాకు ఇళ్ళూ పోయాయి, భూములూ పోయాయి. మిగిలిందంటూ కర్ర, గొడుగు మాత్రమే," అంటారు ముంపు బాధితుల్లో ఒకరైన కోదండరావు. ఒక్కొక్క ప్రభుత్వానికి ప్రాజెక్టు ఓ ఎన్నికల ఆయుధంగా మారింది. బిల్లులు క్లియర్ చేయకుండా, స్లూయస్‌లు నిర్మించకుండా, మట్టిపనులు పూర్తికాకుండా ా ఎక్కడ ప్రారంభమైందో అక్కడే ఆగిపోయింది. పునరావాస కాలనీలు అసంపూర్ణం, పరిహారం లేని నిర్వాసితుల వేదన మాత్రం శాశ్వతం.

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పనులు వేగవంతం చేస్తామంటోంది..

మంత్రి అచ్చెన్నాయుడు రేగులపాడులో జరిగిన బహిరంగ సభలో, "ఇదేం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం," అన్నారు. 35 కోట్లు విడుదల, 14 ఎకరాల పరిహారం, కాలువలు, గట్లు %-% పనులన్నీ టార్గెట్‌తో ప్రారంభమవుతున్నాయని భరోసా ఇచ్చారు. కానీ ప్రజలు ఇప్పుడు మాటల కంటే మూటలు నింపే నీటి కోసం ఎదురు చూస్తున్నారు.

## ఇది కేవలం అభివృద్ధి కథ కాదు - ఇది వ్యవసాయపు పునరుత్థానానికి అవసరమైన నీటి కథ..

ఈ ప్రాజెక్టు పూర్తైతే, శ్రీకాకుళం తీరప్రాంతం కేవలం నీటిని మాత్రమే కాదు, భవిష్యత్తును కూడా కలిగి ఉంటుంది. రైతులు రెండే కాదు, మూడో పంటకూ సిద్ధపడతారు. పునరావాస బాధితులకు ఒక స్థిర జీవితం లభిస్తుంది. కానీ... మరోసారి ప్రజల ఆశలపై రాజకీయ నీళ్లు చల్లినా, ఈ కథనం మరలా వచ్చే ఏప్రిల్‌లోనూ అదే విధంగా మిగిలిపోతుంది.

## రాజకీయాల చెరలో నదీ జలాలు

ప్రాజెక్టు పనులలో తెలుగుదేశం పార్టీ హయాంలో 47 శాతం పురోగతి సాధించగా, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 3 శాతం పనులు మాత్రమే చేసింది. రూ. 855 కోట్లు కేటాయించినా, ఇచ్చింది 300 కోట్లు మాత్రమే. వీటి ద్వారానే భూములు ఇచ్చిన రైతులకు, నిర్వాసితులకు పరిహారం అందించారు. అయితే... సాగునీటి కల మాత్రం చెక్కు గట్టలలోనే మిగిలిపోయింది.



## నిర్లక్ష్య పాలన, నలిగిన జీవనాలు

రేగులపాడు, టెక్కలిపట్నం, నందిగాం, మెళియాపుట్టి వంటి మండలాల్లో రైతులు వర్షాధారంగా ఉండిపోతున్నారు. పంటలు ఎండిపోతే, ఆదుకునేది ఎవరూ లేరు. "జలాశయం పూర్తయితే రెండు పంటలు పండేవి. ఇప్పుడు భూమి కన్నా గొడుగు విలువైనదిగా మారింది," అని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేస్తాడు.

## కూటమి ప్రభుత్వం కొత్త ఆశలు నింపుతుందా?

ప్రస్తుతం అధికారంలో ఉన్న టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, కొత్త ఉత్సాహంతో రూ. 35 కోట్లు విడుదల చేస్తూ పనులు పునఃప్రారంభించింది. "మా ప్రభుత్వం చేతల ప్రభుత్వం," అంటూ మంత్రి అచ్చెన్నాయుడు ఖాతరగా హామీ ఇచ్చారు. "రెండేళ్లలో రిజర్వాయర్ పూర్తి చేస్తాం," అని చెప్పారు. పనుల వేగవంతానికి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

## నిర్వాసితుల బాధలు పునరావృతం

ప్రాజెక్టు నిర్మాణానికి భూములు కోల్పోయిన నిర్వాసితుల పరిస్థితి దయనీయంగా ఉంది. పునరావాస కాలనీల్లో తాగునీరు, రహదారి, విద్యుత్ వంటి ప్రాథమిక వసతులు నానాటికీ సమస్యగా మారాయి. ఉద్యోగ అవకాశాలు, ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని బాధితులు చెబుతున్నారు.

## ఒక జలాశయం... జిల్లాకే జీవనాడి

ఈ ప్రాజెక్టు పూర్తయితే, నలభైకి పైగా గ్రామాల వ్యవసాయ భవిష్యత్తు మారుతుంది. తాగునీటి సమస్య తీరుతుంది. కానీ ఎన్నికల సీజన్‌లో ఒక్కోసారి రాజకీయ నేతల దృష్టిలోకి వస్తున్న ఈ ప్రాజెక్టు, మిగిలిన కాలంలో మాత్రం శ్మశానశాంతిలోకి వెళ్లిపోతుంది.

# శ్రీకాకుళం చెత్త నుంచి.. శక్తి!

* తండ్యాం వలసలో 50 టన్నుల చెత్తను శక్తిగా మార్చే ప్లాంట్‌కు శంకుస్థాపన

**శ్రీకాకుళం, ఏప్రిల్ 14 (వార్త):** చెత్తతో చైతన్యం సృష్టించేందుకు శ్రీకాకుళం మునిసిపల్ కార్పొరేషన్ భారీ అడుగు వేసింది. తండ్యాం వలస డంపింగ్ యార్డ్‌లో 50 టన్నుల సామర్థ్యం గల చెత్త నుంచి శక్తి ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రాజెక్టును ఎనికవరీ వెస్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేపట్టింది. ఈ ప్లాంట్‌ను 20 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. మునిసిపల్ కార్పొరేషన్ 0.50 నుండి 1.00 ఎకరాల స్థలాన్ని లీజు ఆధారంగా కేటాయించింది. ప్రతిరోజూ సుమారు 50 టన్నుల మునిసిపల్ చెత్తను శుద్ధి చేసి విద్యుత్, నీరు, ఎల్పీజీ వంటి ఉప ఉత్పత్తులుగా మార్చే సామర్థ్యం కలిగివుంది.



## ప్లాంట్ ఎలా పనిచేస్తుంది?

థర్మో కెటలిటిక్ టెక్నాలజీ ఆధారంగా పనిచేసే ఈ ప్లాంట్‌కి ప్రత్యేకత ఏంటంటేఒక టన్ను చెత్తతో 1 మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి చేయగల సామర్థ్యం. సేకరించిన చెత్తను చిన్న ముక్కలుగా శ్రెడ్ చేసి, కన్వేయర్ ద్వారా ప్రాసెసింగ్ ఛాంబర్‌కి పంపిస్తారు. అక్కడ 450 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద వాటిని ఆణ్వికంగా విడదీస్తారు. ఆ తరువాత గ్యాస్ రీఫార్మర్‌లో ఆ గ్యాస్‌ను హైడ్రోకార్బన్ గ్యాసులుగా మార్చి, కండెన్సర్ ద్వారా ఆయిల్‌ను వేరుచేసి నిల్వ చేస్తారు. ఈ ఆయిల్‌ను ప్లాంట్ లోపలే విద్యుత్ జనరేటర్లలో వినియోగించి విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తారు. ప్లాంట్‌లో వస్తున్న గ్రీన్ కార్బన్‌ను కూడా శీతలీకరించి వేరే ఉత్పత్తుల కోసం నిల్వ చేస్తారు. ఈ ప్లాంట్ మొత్తం శాస్త్రీయంగా రూపకల్పన చేయబడినది. పర్యావరణానికి హానీ లేకుండా పనితీరు కొనసాగించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

## ఈ ప్రాజెక్టు యొక్క ప్రయోజనాలు

ఈ ప్లాంట్‌తో నగరానికి చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. మునిసిపల్ కార్పొరేషన్ చెత్తను శక్తిగా మార్చడం ద్వారా నగరంలో చెత్త సమస్య తగ్గుతుంది, అలాగే విద్యుత్ అవసరాలు కూడా తీరతాయి. పర్యావరణ పరిరక్షణకు ఇది గొప్ప దోహదం చేస్తుందని మునిసిపల్ వర్గాలు భావిస్తున్నాయి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యే దిశగా ఈ ప్రాజెక్టు ఒక కొత్త అడుగు కావడం ఖాయం.

## శంకుస్థాపన మహోత్సవం

ఈ ప్లాంట్‌కి సంబంధించి శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం శాసనసభ్యుడు గొండు శంకర్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సజావుగా సాగింది.

## ఘనంగా పౌష్టికాహార పక్షోత్సవాలు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 14(వార్త):** పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమాలు ఈ నెల 22వ తేదీ వరకు శ్రీకాకుళం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా సోమవారం కిశోరి బాలికలతో 38, 39, 40 వార్డుల మెర్జింగ్ అంగన్వాడి కేంద్రంలో ర్యాలీ జరిపారు. కార్యక్రమంలో గూనపాలెం సెక్టార్ సూపర్వైజర్ యోగేశ్వరీ, అంగన్వాడీ కార్యకర్తలు, అయాలు, ఏరియా లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధి పాత్రికేయులు

**- మంత్రి అచ్చెన్నాయుడు**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 14(వార్త):** ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరదీసేందుకు ముఖ్య పాత్ర పోషించేది పాత్రికేయులు మాత్రమేనని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శ్రీకాకుళం రూరల్ మండలం తండెంవలసలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ జిల్లా మహాసభల గోడ పత్రిక మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వానికి ఎంతో సహకరించిన పాత్రికేయులు వృత్తి నైపుణ్యం ఎంతో ఉందని అటువంటి పాత్రికేయులకు ప్రభుత్వం ఎప్పుడు సహకరిస్తుందని రేపు జరగబోయే మహాసభలకు ప్రభుత్వ ప్రతినిధులుగా మా సహకారం కూడా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ప్రతినిధులు చింతపల్లి నాగభూషణరావు, డోల అప్పన్న, తిత్తి ప్రవీణ్, టెంక శ్రీను, మాధవ్ ఆకుల, వి రాము, పేడాడ హేమ సుందర్ బొడ్డేపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## మందసలో ఎంఎల్ఏ శిరీషా పర్యటన



**మందస, ఏప్రిల్ 14(వార్త):** మందస మండలంలోని పలాస ఎంఎల్ఏ గౌతు శిరీషా పర్యటించారు. కొత్తపల్లి గ్రామం వద్ద షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించారు. అనంతరం సొండిపూడి గ్రామంలో జరిగిన ఓ ప్రైవేట్ ఫంక్షన్ లో పాల్గొన్నారు. ఎంఎల్ఏ శిరీషాతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, ఆయా గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూడా ఉన్నారు.

## పాత్రికేయులు, ప్రజలకు ప్రభుత్వానికి ఆదర్శంగా నిలవాలి:జిల్లా ఎస్పీ

**శ్రీకాకుళం, ఏప్రిల్ 14(వార్త):**రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరదీసేందుకు ముఖ్య పాత్ర పోషించాలని అది పాత్రికేయులు మాత్రమేనని జిల్లా ఎస్పీ కే మహేశ్వర్ రెడ్డి తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ జిల్లా మహాసభల గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రజా సమస్యలపై ప్రత్యేక కథనాలు రాసి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి దోహదపడే వార్త కథనాలు అందించిన పాత్రికేయులు వృత్తి నైపుణ్యం ఎంతో ఉందని అటువంటి పాత్రికేయులకు ప్రభుత్వం ఎప్పుడు సహకరిస్తుందని రేపు జరగబోయే మహాసభలకు ప్రభుత్వ ప్రతినిధులుగా మా సహకారం కూడా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ప్రతినిధులు చింతపల్లి నాగభూషణరావు, డోల అప్పన్న, తిత్తి ప్రవీణ్, టెంక శ్రీను, మాధవ్ ఆకుల, పేడాడ హేమ సుందర్ బొడ్డేపల్లి రాజేష్ పాల్గొన్నారు.




## కాళికామాతకు వెండి కిరీటం అలంకరణ



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14(వార్త):** డబ్బూరి వీధి లో వేంచేసియున్న దక్షిణా కాళీ ఆలయంలో కాళికా మాతకు తెన్నేటి తేజేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి మేష సంక్రాంతి పూజలు జరిపించారు. భక్తులు, కమిటీ కలసి 1,750 గ్రాముల బరువు గల వెండి కిరీటాన్ని అందజేసారు. అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

# ప్రతీ ఒక్కరూ శాస్త్రీయ ఆలోచన, దృక్పథం కలిగి ఉండాలి



**మందస, ఏప్రిల్ 14(వార్త):** మందస మండలం హరిపురంలో ప్రజా విజ్ఞాన వేదిక నాయకుడు మార్పు జగన్మోహనరావు ఆధ్వర్యంలో జరిగిన విజ్ఞాన సదస్సుకు పీడీఎఫ్ పూర్వ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ, ప్రజా విజ్ఞాన వేదిక నాయకుడు డాక్టర్ మట్ట ఖగేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, విశిష్ట అతిథులుగా హాజరై ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులను ఉద్దేశించి జీవ పరిణామ క్రమము వివరించారు. శాస్త్రీయ దృక్పథం ద్వారానే సమాజాభివృద్ధి జరుగుతుందని, ప్రశ్నించే తత్వాన్ని కలిగి ఉండాలని, శాస్త్రీయ ఆలోచన, శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు దాసరి ఈశ్వరరావు, మామిడి కోదండరావు, నల్ల హడ్డీ, పలు కళాశాలలు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులకు జీవపరిణామం అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రజా విజ్ఞాన వేదిక బహుకరించింది. ప్రజా విజ్ఞాన వేదిక(మందస) ఆధ్వర్యంలో జరిగిన జీవపరిణామ క్రమం జీవితచరిత్ర అనే అంశం పైన వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి గీతం టాలెంట్ స్కూల్ హరిపురం విద్యార్థిని బి.గీత, ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ బహడపల్లి విద్యార్థిని కె.కరిష్మా, తృతీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ హరిపురం జి.ప్రణీత గెలుచుకున్నారు. ప్రోత్సాహక బహుమతులు కీర్తన(జడ్పీహెచ్ఎస్, కొత్తపల్లి), సాలిన సాయిశ్రీ(జడ్పీహెచ్ఎస్, అంబుగాం), చరిణాయాదవ్, కోకిల, జడ్పీహెచ్ఎస్, మందస, బి.ప్రవీణ్ ఎంపీయూపీఎస్ నారాయణపురం విద్యార్థులు కైవసం చేసుకున్నారు.

## ఎం.తోటూరు జంక్షన్‌లో సంకల్పం



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14(వార్త):**స్థానిక రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఎం.తోటూరు జంక్షన్ లో సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. రూరల్ ఎస్ ఐ శ్రీనివాస్ రావు శక్తి యాప్ రోడ్డు భద్రతా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి రాజు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు

**సంతబొమ్మాళి, ఏప్రిల్ 14(వార్త):** హరిహర సుతుడు కలియుగ దైవం ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలం, నౌపడ అయ్యప్ప సన్నిధానంలో గురుస్వామి నక్క భీమారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నపిల్లల కోలాటం అందరినీ ఆకట్టుకుంది. నౌపాడలో ధర్మశాస్త్ర అయ్యప్ప మందిరం నిర్మాణానికి విలువైన భూమీ ఇచ్చిన అనపాన దానయ్య కుమారులను కోట రాము రెడ్డి, గోవింద్ ,శ్రీను స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజలు పెద్దలు అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పడిపూజ, కర్పూర హారతి, సంగీత స్వరార్చన, అన్నదాన కార్యక్రమం, దీపారాధన, వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ఇంటర్ ఫలితాల్లో కస్తూరిబా విద్యాలయ విద్యార్థినిల ప్రతిభ

**-విద్యార్థినిలకు అభినందించిన ప్రిన్సిపల్ వాసంతి**

**మందస, ఏప్రిల్ 14(వార్త):** మందస మండలంలోని వీరగున్నమ్మపురం సమీపంలో గల కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు ప్రతిభ చూపారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో సత్తా చాటారు. ఎంఎల్టీ గ్రూపులో ద్వితీయ సంవత్సరంలో 23 మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగా.. శతశాతం ఫలితాల్లో 23మంది కూడా ఉత్తీర్ణత సాధించారు. వీరిలో హారిక 963(1000) సాధించగా.. ప్రథమ సంవత్సరంలో 31మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగా, 30మంది ఉత్తీర్ణులయ్యారు. 95.77శాతం ఫలితాలు పొందగా.. ఎం.త్రివేణి 452(500) సాధించింది. కాగా, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 400లకు పైగా మార్కులను 14మంది విద్యార్థినిలు, ద్వితీయ సంవత్సరంలో 900లకు పైగా మార్కులను ఆరుగురు విద్యార్థినిలు సాధించారు. ఎం.త్రివేణి 500 మార్కులకు 452 మార్కులు, శివకోటి హారిక 1000 మార్కులకు 963 పొందారు. వీరిని ప్రిన్సిపల్ రఘుపాత్రుని వాసంతి, బసవ భాగ్యలక్ష్మి, పొందూరు పావని, బి.అశ్విని, ఉపాధ్యాయునిలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.



# బీజేపీ బలోపేతానికి అహర్నిశలు కృషి

**గార, ఏప్రిల్ 14(వార్త):** భారతీయ జెనతా పార్టీ సంస్థాగతంగా గార మండలంలో బలోపేతం చెయ్యటానికి హహర్నిశలు కృషి చేస్తున్నానని ఆపార్టీ మండల అధ్యక్షురాలు మైలపల్లి లక్ష్మిజనార్ధన్ అన్నారు. మండలంలోని పోర్టకళింగపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీజేపీ మండల పార్టీ కార్యాలయం ను ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు సిరిపురం తెజేశ్వరరావు చేతులు మీదుగా ఆదివారం పారంభోత్సవం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో లక్ష్మి జనార్ధన్ మాట్లాడుతూ వాడ వాడలా పార్టీని విస్తరింపజేసీ తనకు అప్పగించిన బాధ్యతకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని ఆమె పేర్కొన్నారు. కేంద్రంలో వరుసగా మూడోసారి బీజేపీని అధికారంలో నిలిపిన ఘనత ఒక్క ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని ఆమె కొనియాడారు. దేశ విదేశాల్లో సైతం మోదీ నాయకత్వంను కొనియాడుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఇందులో భాగంగా మండలంలోని సుమారుగా 50మంది యువకులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీలో ప్రతిఒక్కరు కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభివృద్ధికీ కృషి చెయ్యాలని సూచించారు. అలాగే ఈ కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కరానికి వేదిక కావాలని వారు ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పైడి వేణుగోపాలం, అట్టాడ రవి బాబ్జి, బిర్లంగి ఉమామహేశ్వరరావు, చల్లా వెంకటేశ్వరరావు, మైలపిల్లి జనార్ధనరావు, పండి యోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఘనంగా స్వర్ణ భారతి స్నాతకోత్సవం

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14(వార్త):** స్థానిక స్వర్ణ భారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్నాతకోత్సవం నిర్వహించారు. కేజీ విద్యార్థులకు పట్టాలనుఅందజేశారు .విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్ రెడ్డి ఆధ్వర్యంలో 99 మంది విద్యార్థులకు పట్టాలతో పాటు సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో చాట్ల నీలిమా రెడ్డి, చంద్రమ్మ ,గుణవతి ,తిరుమల, డిల్లేశ్వరి ,రచిత ,మేనక మరియు దివ్య తదితరులు పాల్గొన్నారు.





### -అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ

**శ్రీకాకుళం, ఏప్రిల్ 14(వార్త):** నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా శ్రీకాకుళం నగరంలో స్థానిక అంబేద్కర్ నూతన కాంస్య విగ్రహ ఆవిష్కరణ అనంతరం వేడుకలలో పాల్గొన్న కేంద్ర పౌర విమానశాఖ మంత్రివర్యులు, కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు, రాష్ట్ర వ్యవసాయ, పాడిపరిశ్రమ, పశుసంవర్ధక, సహకార, మార్కెటింగ్, మత్స్య శాఖ మంత్రి వర్యులు, కింజరాపు అచ్చెన్నాయుడు గారు, శ్రీకాకుళం శాసనసభ్యులు గొ%శీ%డు శంకర్ గారు, గౌరవ జిల్లా కలెక్టర్ గారు,ఉన్నత అధికారులు,ప్రజాప్రతినిధులు కూటమి పార్టీ నాయకులు,దళిత సంఘాలు నాయకులు, ప్రారంభించి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**శ్రీకాకుళం, ఏప్రిల్ 14(వార్త):** భారత ప్రభుత్వం యువజన వ్యవహారములు, క్రీడలు మంత్రిత్వ శాఖ మై భారత్/నెహ్రూ యువ కేంద్రం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, లైఫ్ ఫ్యూయల్ సర్వీసు ఆర్గనైజేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పురుషులు, శ్రీకాకుళం ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంత్యుత్సవం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) ప్రిన్సిపాల్ సురేఖ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత, భారతదేశ తొలి న్యాయ శాఖ మంత్రి, ఆర్థికవేత్త, ప్రొఫెసర్, లాయర్ ఇలా ఎన్నో సేవలు అందించాన్నారు నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ కె.వెంకట్ఉజ్వల్ మాట్లాడుతూ అంబేద్కర్. కేవలం ఒక న్యాయవాదిగానో, రాజ్యాంగ నిర్మాతగానో మాత్రమే కాకుండా, ఒక గొప్ప సంఘ సంస్కర్తగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా ఆయన నిలిచిపోయారు. ఆయన జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిచ్చే ఒక అద్భుత గాథ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పురుషులు ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి డాళ్ళ ఆర్ శ్రీనివాస పాత్రో, డా. బిఎన్ వి చలమయ్య మాట్లాడుతూ సాధారణమైన మేధాశక్తి కలిగిన అంబేద్కర్, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా తన చదువును కొనసాగించారు. ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆయన ఎన్నో కష్టాలు పడ్డారన్నారు.




సెట్శ్రీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి ఇ ఒ బి వి ప్రసాద్ రావు మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించిన తర్వాత భారతదేశానికి తిరిగి వచ్చిన అంబేద్కర్, సమాజంలో నెలకొన్న కుల వివక్షను చూసి తీవ్రంగా కలత చెందారు. అంటరానితనం అనే సాంఘిక దురాచారానికి వ్యతిరేకంగా ఆయన తన జీవితాన్నంతా పోరాడారు. దళితుల హక్కుల కోసం నిరంతరం గళం విప్పారు. వారిని సమాజంలో సమానంగా చూడాలని ఆయన దృఢంగా నమ్మారు.

ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అధికారి ఎన్.నారాయణరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పురుషులు అధ్యాపకులు నెహ్రూ యువ కేంద్ర అధికారి కార్యక్రమ సహాయకులు డి శ్రీనివాసరావు, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు అరుగుల దిలీప్ కుమార్, మట్ట ప్రియాంక, గుండ వసంతలక్ష్మి, గార మౌనిక, లైఫ్ ఫ్యూయల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గురుగుబిల్లి శ్రీధర్, కార్యదర్శి అచ్యుతరావు, ఝాన్సీ అగ్రికల్చర్ అండ్ ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రౌతు సుమతీ మోహనరావు, ఎన్ ఎస్ ఎస్, ఎన్.సి.సి యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళులు




**గార, ఏప్రిల్ 14(వార్త):** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతోపాటు 24పంచాయతీల సచివాలయంలలో అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటంనకు పూలమాల వేసి నివాళిలర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమలో రాజ్యాంగ నిర్మాణంలో ఆయన చేసిన సేవలను, భావితరాల భవిష్యత్తుకు ఆయన చూపించిన మార్గదర్శకాలను వక్తలు కొనియాడారు. మండల కేంద్రం అయిన గార, కళింగపట్నంలలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచులు పొట్నూరు కృష్ణమూర్తి, బడగల వెంకటప్పారావు, మాజీ ఏ. ఎం. సి. చైర్మన్ పీస రమణమూర్తి, ముంజేటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



**ఎచ్చెర్ల, ఏప్రిల్ 14(వార్త):** ఎచ్చెర్ల మండలం అంబేద్కర్ నగర్ చిన్న ముద్దాడ లో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి ఘనంగా జరుపుకున్నారు. పాల్గొనివారు మండల అధ్యక్షులు బెండు మల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ లింగాల రామకృష్ణ, అంబేద్కర్ నగర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### కలెక్టర్ కార్యాలయంలో




**శ్రీకాకుళం, ఏప్రిల్ 14(వార్త):** భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సి సెక్షన్ సూపరింటెండెంట్ రాజేశ్వరరావు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ చక్రవర్తి, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అంబేద్కర్ సేవలను స్మరిస్తూ స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.




**సంతబొమ్మాళి, ఏప్రిల్ 14(వార్త):** భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సంతబొమ్మాళి మండలం లో సోమవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రం సంతబొమ్మాళి లో సచివాలయం ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . అలాగే స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ జయంతి వేడుకల్లో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అంజలి ఘటించి కేకు కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో రేచుక్క ప్రసాదు రెడ్డి అప్పన్న, కూచెట్టి కాంతారావు, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**ఎచ్చెర్ల, ఏప్రిల్ 14(వార్త):** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం ప్రాంగణంలో జాతీయ సేవా పథకం ఆణ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి బాలాజీ మాట్లాడుతూ అంబేద్కర్ జ్ఞాన భాస్కరుడు అని కొనియాడారు. ఏవో ముని రామకృష్ణ మాట్లాడుతూ గాంధీ – అంబేద్కర్ ల సిద్ధాంతాలు, ఆశయాలు, ముసాయిదా కమిటీ చైర్మన్ గా భారత రాజ్యాంగాన్ని నిర్మాణం చేసిన తీరు ప్రశంసనీయం అన్నారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ శ్రీ. గేదెల రవి మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి పౌరుడు ఆ మహనీయుని స్ఫూర్తితో సమాజంలో మార్పు తీసుకు రావడానికి కృషి చేయాలన్నారు. ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డా.పెద్దింటి ముకుంద రావు మాట్లాడుతూ గొప్ప సేవాభావంతో సమసమాజం నిర్మాణం కోసం పాటుపడాలన్నారు. అసోసియేట్ డీన్ కె.రమణ వెను




కబడిన తరగతుల వారికి, అణగారిన కులాల వారికి విద్య అందుతుంది అంటే ఆయన అపారమైన కృషి ఫలితమేనన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. వి.సింహాచలం మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెడితే సామాజిక వ్యవస్థ బాగుంటుంది. విద్యార్థులు మంచి మార్గంలో నడిచి మీ తల్లిదండ్రులకు, విశ్వ విద్యాలయానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

**మందస, ఏప్రిల్ 14(వార్త):** మందస మండలంలోని పలు ప్రాంతాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా జరిగింది. హరిపురం-బాలిగాం జంక్షన్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి, ప్రశ్నించే తత్వాన్ని నేర్పించిన మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. కార్యక్రమంలో భావన దుర్యోధన, జికె నాయుడు, దాసరి తాతారావు, లబ్బ రుద్రయ్య, తమిరి భాస్కరరావు, ముడుమంచి నవీన్ కుమార్, బమ్మిడి కర్రయ్య, కుప్పిలి వెంకటరావు, బదకల వెంకటరావు, కొనారి తులసీరావు, సంతోష్ కుమార్ పండా, పొందర దుదిష్టి తదితరులు పాల్గొన్నారు. సొండిపూడి జడ్.పి.హెచ్.ఎస్.లో రిటైర్డ్ ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ నగిరి లక్ష్మీనారాయణ నిర్మించబడిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. మహిళలు యువత విద్యార్థులు ఊరేగింపుగా పాఠశాలకు చేరుకున్నారు. హెచ్ఎం సుందర్ సాల్మన్ రిబ్బన్ కట్ చేసి విగ్రహావిష్కరణ చేయగా, విగ్రహ దాత నగిరి లక్ష్మీనారాయణను ఉపాధ్యాయులు, సిబ్బంది శాలువతో సన్మానించారు. నగిరి హరిబాబు కుమార్తె నగిరి హన్సిక ఇంటర్మీడియట్ లో 984 మార్కులు సాధించినందుకు విగ్రహ దాత నగిరి లక్ష్మీనారాయణ 5000 రూపాయలు, నగిరి కరుణాకర్ వెయ్యి రూపాయలు బహుమతిగా ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నలిని, శ్రీనివాసరావు ఎస్.ఎం.సి చైర్పర్సన్ తలగాన మహేష్,మాకమ్మ, మూలిపాడు, కొత్తపల్లి సర్పంచులు గుసిరి వెంకటరావు, ఎస్.దివ్య, సిహెచ్ లక్ష్మీనారాయణ, వై.తులసీదాస్, ఎన్.కరుణాకర్, కె.వెంకటరమణ, ఎస్.విజయ్ తదితరులు పాల్గొన్నారు.అంబేద్కర్ జయంతి వేడుకలు, విగ్రహావిష్కరణ, విజ్ఞాన భవనం ప్రారంభోత్సవం మూలిపాడు పంచాయతీలో జరిగింది.ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి మోహన రావు, గ్రామ సర్పంచ్ గుసిరి వెంకటరావు, గ్రామ పెద్దలు కలిగాన సూర్యనారాయణరావు, తెంబ నారాయణ రావు, కలిగిన భాస్కరరావు , తెంబ మురళీకృష్ణ, నగిరి విశ్వనాథం,




మహిళలు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో హరిపురంలో అంబేద్కర్ జయంతి జరిగింది. కార్యక్రమంలో యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు జన్ని సోమేశ్వరరావు, ప్రజా విజ్ఞాన వేదిక మందస కన్వీనర్ మార్పు జగన్మోహన రావు, జిల్లా అకాడమిక్ సెల్ కో కన్వీనర్ కె.మాధవరావు , ప్రజా విజ్ఞాన వేదిక మందస నాయకుడు ఎం.కోదండరావు, రిటైర్డ్ టీచర్ కె.గంగారావు, యుటిఎఫ్ మందస పూర్వపు అధ్యక్షుడు పి.కొండలరావు, జిల్లా కౌన్సిలర్లు తరిణి సోమేశ్వరరావు, గున్న రాజు, టి.గంగారావు, జి.కృష్ణరావు, ఎం.రవీంద్ర, ప్రజా విజ్ఞాన వేదిక నాయకుడు నారాయణ రావు, మామిడి గణపతి తదితరులు పాల్గొన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం కార్యాలయంలో అంపోలు త్రినాథరావు అధ్యక్షతన అంబేద్కర్ జయంతి జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సీనియర్ సిటిజన్స్కు గుర్తింపు కార్డులు అందజేశారు. కార్యక్రమంలో వాయలపల్లి నారాయణరావు, కొర్ల పాపారావు, గుంట చక్రపాణి, గుంట కేశవరావు, వల్లభ హరికృష్ణ, గొర్రె సాంబమూర్తి, వడ్డి అభిమన్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## అంబేడ్కర్‌కు నివాళి

**శ్రీకాకుళం, ఏప్రిల్ 14(వార్త):** భారతదేశ రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.అర్. అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన సేవలను స్మరిస్తూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ప్రపంచానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని రూపొందించి భారతదేశానికి అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీలు, సామాజికంగా,రాజకీయంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే దానికి డా.బి.ఆర్. అంబేద్కర్ కారణమన్నారు. కడు పేదరికంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి కుల వ్యవస్థ, అంటరానితనం నిర్మూలించాలని అహర్నిశలు కృషి చేసిన కృషీవలుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు.డా. బి. ఆర్ అంబేద్కర్ ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకల్లో ఆర్మ్డ్ రిజర్వ్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, సీఐ శ్రీనివాస్, అర్ఐ నర్సింగ రావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# బహుముఖ ప్రజ్ఞాశాలి అంబేడ్కర్

**✻ ప్రపంచం గర్వపడే రోజు ✻ బాబాసాహెబ్ జీవితం మనందరికీ ఆశయం, ఆదర్శం ✻ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ✻ ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి ✻ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ✻ అంబేడ్కర్‌కు ఘన నివాళి ✻ అంబేడ్కర్ జంక్షన్‌లో కాంస్య విగ్రహం ప్రారంభం**

**శ్రీకాకుళం, ఏప్రిల్14 (వార్త):** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి మహోత్సవాల సందర్భంగా అంబేద్కర్ కళావేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడుతో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొని ముందుగా అంబేద్కర్ కూడలి వద్ద సాంఘిక సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన నూతన అంబేద్కర్ కాంశ్య విగ్రహావిష్కరణ ఆవిష్కరించి పూల మాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక డా. బీఆర్ అంబేద్కర్ అడిటోరియంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి అంటే ప్రపంచం మొత్తం గర్వపడే రోజన్నారు. ప్రతి ఒక్కరికి హక్కు కల్పించారన్నారు. ప్రతి భారతీయుడికి పవిత్ర గ్రంథం బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగమన్నారు. బాబా సాహెబ్ అంటే సత్యం, ఆత్మగౌరవం, ధైర్యం, ఆదర్శం అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ చరిత్ర పిల్లలకి తెలియాలని వివరించారు. అణగారిన వర్గాలకు హక్కులు కల్పించారన్నారు. అంబేద్కర్ జీవితం మనందరికీ ఆశయం, ఆదర్శం కావాలన్నారు. రాజ్యాంగం ద్వారానే సామాజిక పదవులు ఇవ్వడం, రిజర్వేషన్ వ్యవస్థ అమలు చేయడం జరుగుతోందన్నారు. వెనుకబడిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారన్నారు. అంబేద్కర్ ఆశయాలను మనమందరం కొనసాగించాల్సి ఉందన్నారు. జాతికి వెలుగునిచ్చిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ విద్యార్థి దశలో అంటరానితనానికి గురయ్యారని, సమాజంలో అందరికీ సమానత్వం ఉండాలని ఆయన పోరాడారన్నారు.అంబేద్కర్ గొప్ప విద్యావేత్త, న్యాయవాది అని అన్నారు. కార్యక్రమంలో 9.5 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు చేసువడం చాలా గర్వకారణం అన్నారు. ప్రభుత్వం తరపున పాత విగ్రహం మార్చేందుకు సంకల్పించుకొవడం జరిగిందన్నారు, అంబేద్కర్ జీవిత చరిత్ర చదివితే ఆయన అనుభవించిన కష్టాలు మన హృదయాన్ని కలచివేస్తాయన్నారు, అటువంటి సమయంలో 9 డిగ్రీలు చదివిన వ్యక్తి ఆర్థిక వేత్త, సంఘ సంస్కార్త డా. బి ఆర్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యం 75 సంవత్సరాలు అయిన రాజ్యాగాన్ని పూజిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సమాన హక్కులు కల్పిస్తున్నారని, సంక్షేమ పథకాల్లో సగానికిపైగా బడుగు, బలహీన వర్గాలకు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అందుకుని సమాజంలో సామాజికంగా, ఆర్థికంగా ప్రతి ఒక్కరు ఎదగాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంటే సత్యం, ఆత్మగౌరవం, ధైర్యం, ఆదర్శం అన్నారు. శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ బి సి భవనం, అంబేద్కర్ కాస్య విగ్రహం ఏర్పాటు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. స్థానిక అంబేద్కర్ అడిటోరియం మరమత్తులు చేయించవలసినదిగా జిల్లా కలెక్టర్ ని కోరారు. ఎస్పి కె వి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సామాజికంగా, రాజకీయంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే దానికి డా.బి.ఆర్. అంబేద్కర్ కారణమన్నారు. దళిత సంఘం నాయకులు రిటైర్డ్ ఆర్డిఓ పి.ఎమ్.జె బాబు, తెలుగు దేశం రాష్ట్ర యూవత కార్యదర్శి దుంగ భాస్కర్, తైక్వాండో శ్రీను, కంట వేణుగోపాల్, మట్టా పురుషోత్తం, బోసు మన్మధ, ఎస్ వి రమణ మాదిగ, బొడ్డేపల్లి నర్సింహులు తదితరులు అంబేద్కర్ జీవిత విశేషాలు కొనియాడి వారి అడుగుజాడల్లో అందరూ నడుచుకోవాలన్నారు. కార్యక్రమం జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకు విశ్వమోహన్ రెడ్డి, శ్రీకాకుళం ఆర్డీఓ సాయి ప్రత్యూషా తదితరులు పాల్గొన్నారు.

### కాంస్య విగ్రహం ప్రారంభం

నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా శ్రీకాకుళం నగరంలో స్థానిక అంబేద్కర్ నూతన కాంస్య విగ్రహాన్ని కేంద్ర పౌర విమానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ, పాడిపరిశ్రమ, పశుసంవర్ధక, సహకార, మార్కెటింగ్, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్, జిల్లా కలెక్టర్‌తో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘ నాయకులు ప్రారంభించారు.



# మతపరమైన అవాస్తవాలు ప్రచారం చేస్తే చర్యలు

**✻ ఆలయాలు గోడలపై స్లోగన్స్ రాసిన ముగ్గురిని అరెస్టు చేశాం**
**✻ చర్చి నిర్మాణం జరగకుండా ఉండేందుకే ఈ దారుణం**
**✻ కేసు దర్యాప్తుకు తొమ్మిది ప్రత్యేక బృందాలు**
**✻ ప్రార్ధన మందిరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**
**✻ జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి**



**శ్రీకాకుళం, ఏప్రిల్ 14 (వార్త):** ఎవరైనా మతపరమైన అవాస్తవాలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం, యలమంచిలి గ్రామంలో యండల కామేశ్వరి స్వామి గుడి లోపల ఉన్న కాంపౌండ్ గోడపై, అసిరితల్లి గుడి వద్ద, కామినాయడు పేట ఆంజనేయ స్వామి గుడి గోడపై కొందరు మతపరమైన రాతలు రాసిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. దీనిపై ఆలయ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై తొమ్మిది బృందాలతో విచారణ జరిపామన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సోమవారం మీడియాతో మాట్లాడారు. మార్చి 29న రాత్రి ఏడు గంటల సమయం నుంచి మార్చి 30న 3.30 గంటల మధ్యకాలంలో జలుమూరు మండలం, యలమంచిలి,పరిసర గ్రామాలలో ముద్దాయిలు పోగొట్టి ఈశ్వరరావు, మామిడి అజయ్ చందక దేముడు నాయుడులు జలుమూరు మండలంలోని ఆలయాలపై మతప్రచార రాతలు రాశారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు వీటిని రాశారని వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి వీరిని అరెస్టు చేశారన్నారు. యలమంచిలి పాస్టర్ అయిన చొక్కపు శంకరరావు గత 2 సంవత్సరాలు నుండి బుడితి చర్చ్ కి రాకుండా యలమంచిలి గ్రామంలో చర్చ్ ని ఏర్పాటు చేసుకొని ప్రార్ధనలు చేస్తున్నాడు. చర్చ్ నిర్మాణం కోసం 30 సెంట్లు భూమిని తీసుకున్నాడు. అయితే ఈ చర్చి నిర్మాణం జరిగితే బుడితి చర్చికి భక్తులు రావడం తగ్గిపోతుందని, కానుకలు రావని చొక్కపు శంకరరావు పాస్టర్‌ను యలమంచిలి నుండి ప్రజలు వెళ్లగొట్టేలా చర్చ్ నిర్మాణం పూర్తిగా జరుగకుండా చేయాలనే ఉద్దేశ్యంతో బుడితి చర్చ్ పాస్టర్ అయిన జాన్ పీటర్ తనకు తెలిసిన పాగోటి ఈశ్వరరావుకు చెప్పగా, పాగోటి ఈశ్వరరావు తన చిన్ననాటి స్నేహితుడు అయిన మామిడి అజేయ్ గురుంచి చెప్పగా అతన్ను రప్పించి బుడితి చర్చ్ పాస్టర్ అయిన జాన్ పీటర్ ప్లాన్ ప్రకారం యలమంచిలి చుట్టుప్రక్కల ఉన్న హిందూ దేవాలయాలుపై యేసుప్రభువు యొక్క వాక్యాలు రాయించారన్నారు. అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీనివాసరావు పర్యవేక్షణలో నరసన్నపేట ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస రావు, కొత్తూరు ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, టెక్కలి ఇన్‌స్పెక్టర్‌విజయకుమార్, ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి తో పాటు సిబ్బంది ఈ కేసు ఛేదించారన్నారు. వీరిని ఎస్పీ అభినందించారు. అలాగే ఆలయాలు, చర్చ్, మసీదులువంటి ప్రార్ధన మందిరాల వద్ద నేరాల నియంత్రణకు భద్రత చర్యలు తూచా తప్పకుండా కమిటి సభ్యులు పాటించాలని ఎస్పీ సూచించారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546